జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

బుధవారం | 15 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 10

## ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి

- మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన ఉప ముఖ్య మంత్రి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క

మిగతా 2 లో...



# రియల్ దందా..?

7 లో..

## అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు...

- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- స్థానిక గ్రామపం చాయతీ అనుమతి లేదు
- నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు
- గ్రామ పంచాయతీకి స్థలం కేటాయిం చలేదు
- ఈ వెంచర్ కు డిటిసిపి పర్మిషన్ కూడా లేదు
- దందాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు
- అసలు మండల కేంద్రంలో ఏం జరుగుతుంది
- చర్చించుకుంటున్న స్థానికులు

అనుమతి లేకుండా బోనకల్ మండల కేంద్రంలో వైరా- జగ్గయ్య పేట ప్రధాన రహదారి పక్కన ఓ వెంచర్ వెలిసింది. ఈ వెంచర్ కు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమ తులు లేవని తెలుస్తుంది.? గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసు కోకుండానే వెంచర్ ఏర్పాటు చేసి నట్లు తెలుస్తుంది. ఎటువంటి అను మతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనుమతి లేని ఈ వెంచర్ లో హద్దురాళ్ళను కూడా బాతి ప్లాట్లను కూడా అమ్మకం చేస్తు న్నట్లు తెలుస్తుంది?.

● బోనకల్, ప్రజాజ్యోతి

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన

### విద్య వైద్యా రంగాలకు ప్రభుత్వం పెద్దపీట పొంగులేటి



**కల్లూరు, ఏప్రిల్ 14: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం రెవిన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన నిర్వహించారు. సమ సమాజ నిర్మాణంలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరైన నేపథ్యంలో మంత్రి పొంగిలేటి సొంత మండలం చెన్నూరు గ్రామంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పొంగు లేటి మాట్లాడుతూ దీని ద్వారా అన్ని వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించడానికి ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్య వైద్య రంగాలకు ప్రత్యేక శ్రద్ధతో

మిగతా 2 లో...

## విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యువత అంబేద్కర్ ఆశయాలను ఆచర ణలో పెట్టాలి
- రాజ్యాంగం దేశ ప్రజల హక్కులు, బాధ్యతలకు బలమైన పునాది సమానత్వం, స్వేచ్ఛ, అంబేద్కర్ చూపిన మార్గం
- జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివా ళులు అర్పించిన కలెక్టర్



2 లో...

## నేటి సమాజానికి అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం... ఎమ్మెల్యే రాగమయి

- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఏప్రిల్14(ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయకోవిధులు, రాజనీతిజ్ఞులు, అంటరానితనం,విపక్షలపై అలుపెరగని పోరాటం చేసిన సంఘసంస్కర్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వజయంతి వేడుకలు పట్టణంలోని,మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ

మిగతా 2 లో...

## నేటి సమాజానికి అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం... ఎమ్మెల్యే రాగమయి





(మొదటి పేజీ తరువాయి...)

భారతదేశ స్వతంత్రం తరువాత దేశాన్ని సరైన స్థితిలో, దిశలో, ముందుకు తీసుకురావడానికి ఆయన కీలక పాత్ర వహించారని, తొలి న్యాయవాదిగా కమిటీ వేసి రాజ్యాంగాన్ని నిర్మించిన మొదటి వ్యక్తి ఆయన అని అన్నారు. కులా భివక్షకు, అంటరానితనానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం, రాజ్యాంగ పరమైన రక్షణ కల్పించడంలో ఆయన ప్రత్యేక పాత్ర ఉందని, మహిళల కోసం పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్ అమలు చేశారని, హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి,సాధించిన వీరుడని అన్నారు. ఆనాడు ఆయన చేసిన త్యాగాలు నేటి ఫలాలుగా,మనందరం అనుభవిస్తున్నామని, భావితరాలకు,నేటి సమాజానికి ఆయన సేవలను ఆయన అందించిన ఫలాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి



(మొదటి పేజీ తరువాయి...)

పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,డియఫ్ వో సిర్ధార్ విక్రమ్ సింగ్, నగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత మానవహారంగా ఏర్పడి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు,వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు, పోలీసులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ వర్గాల ప్రజలు సంయుక్తంగా వేగ నియంత్రణ వంటి నిబంధనలను పాటిస్తూ,సురక్షిత ప్రయాణం,హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని అధికారులు అవగాహన కల్పించారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి పథంలో సాగుతుందని అన్నారు. విప్లవాత్మక మార్గంలో విద్య ఒకటే ప్రతి పేద విద్యార్థిని ప్రభుత్వం చదివిస్తుందని అన్ని కులాల ఎస్సీ ఎస్టీ, బిసి ఓసి మైనారిటీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యార్థులకు న్యాన్యమైన విద్య అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో ఈ పాఠశాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి శిలాఫలకాల పై పరిమితం కాకుండా వడివడిగా పనులు జరుగుతాయని అన్నారు. అభివృద్ధిని ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం రాగానే



200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పేదవాడి ఇల్లు మంజూరుతో పేదవాడి ఆత్మగౌరవంగా ఉండే విధంగా అర్హులకు ఇల్లు నిర్మిస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు 72 వేల ఉద్యోగాలు, 26,654 కోట్లతో రైతు రుణమాఫీ, రైతు భరోసా 12 వేల కోట్ల సన్న వడ్లకు మద్దతు ధర 500 ఇవ్వడం ద్వారా పేదలకు రైతులకు మహిళలకు అభివృద్ధికి చిహ్నంగా మారుస్తున్నాయి అని అన్నారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి విషయంలో సంక్షేమ రెండు కళ్ళతో నడుస్తుందని తెలిపారు. అనంతరం మంత్రిని గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, తహసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, ఆ రైలు, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ డి. మోహన్ నాయక్ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ నల్లజాల కిషోర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు పసుమర్తి మోహన్ రావు, కెవిఆర్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

- ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు గోపి



**ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం ముత్తారం గ్రామం మాదిగ రిజర్వేషన్ పోరాటాల సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్, శ్రేణులు పాల్గొని జై భీమ్ నినాదాలతో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల గోపి, నారాపొంగు కిరణ్, లంజపల్లి వెంకటేశ్వర్లు, కొప్పుల నాగరాజు, నారాపొంగు బుచ్చయ్య, నారాపొంగు శ్రీను, బొడ్డు రవి, నారాపొంగు ఉపేందర్, లంజపల్లి ఉదయ్, నారాపొంగు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




**మధిర ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన మధిర ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ కోశాధికారి కాకర పర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్, ఉప కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శులు వాసు బాణాల శంకరాచారి, ప్రెస్ క్లబ్ సభ్యులు క్రిస్టఫర్, వేణు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి
- రాజ్యాంగం దేశ ప్రజల హక్కులు, బాధ్యతలకు బలమైన పునాది సమానత్వం, స్వేచ్ఛ, అంబేద్కర్ చూపిన మార్గం
- జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ రూపకర్తగా,సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు.ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు,బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అంబేద్కర్ దూరదృష్టివల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో కెసిఆర్ అడుగుజాడలు

- **బిఆర్ఎస్ చింతకాని మండల శాఖ నివాళులు**



**చింతకాని ఏప్రిల్ 14ప్రజాజ్యోతి** ప్రతినిధి:మన మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.పార్టీ నాయకులు, కార్యకర్తలు బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అంబేద్కర్ ఆశయాలను అక్షరాలా అమలు చేశారని గుర్తుచేసుకున్నారు:గౌరవ ప్రతీక సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి పేరు పెట్టడం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచారు.విశ్వరూపం హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి మన ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారు.ఆర్థిక తోడ్పాటు 'దళిత బంధు' వంటి విప్లవాత్మక పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కెసిఆర్ విద్యాయజ్ఞం గురుకుల విద్య ద్వారా అణగారిన వర్గాల బిడ్డలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించి అంబేద్కర్ కలలుగన్న విద్యావంతుల సమాజాన్ని నిర్మించారు.బాబా సాహెబ్ చూపిన బాట – కెసిఆర్ గారు నడిచిన దారిఇదే తెలంగాణ ప్రగతికి సాక్ష్యంఅంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు,మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంతరావు, సర్పంచ్ లు పరిశుద్ధరావు,వీరబాబు, మాజీ ఎఎంసి డైరెక్టర్ నాగయ్య నారపోగు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం శ్రీను, రామకృష్ణాపురం శాఖ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీను,నాగిలికొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, మాజీ ఎంపీటీసీ భగవాన్,గాంధీనగర్ కాలని మాజీ సర్పంచ్ డేవిడ్, శాఖ అధ్యక్షులు కొండలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ హాస్టల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చింతకాని ఏప్రిల్ 14ప్రజాజ్యోతి ప్రతినిధి :**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం నాగులవంచలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వర రావు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలు మరియు వారి నినాదం బోధించు, సమీకరించు, పోరాడ లని ప్రజలను చైతన్యవంతులను చేశారని తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత చదువులు ఉద్యోగాలు పదవులు సాధించి అంబేద్కర్ ఆశయాలు సాధించాలని కోరినారు. అదేవిధంగా మహనీయుల జయంతులను పురస్కరించుకొని వ్యాసరచన, వక్తృతపు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్, దిలీప్, వినయ్ పాల్గొన్నారు.

## ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసిన చింతకాని పోలీసులు




**చింతకాని ఏప్రిల్ 14ప్రజాజ్యోతి ప్రతినిధి** :రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హా ట్‌స్పాట్లను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులనుఏర్పాటు చేసినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. ఖమ్మం బోనకల్ రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పందిళ్లపల్లి, రామకిష్టపురం వద్ద ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటీవల రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపు లా ఉన్న చెట్ల పొదలను తొలగించిన ఎస్సై "అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భా గంగా ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహ నం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని ల క్ష్యంతో చేపట్టిన 'అరైవ్ అలైవ్' భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తు న్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటి కి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని అవగాహన కల్పించడంతో పాటు ఇతర శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం, దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం ఐ.ఎన్.టి.యు.సి కోటి

- **జె వి ఆర్ ఓసి లో ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి**



**సత్తుపల్లి ఏప్రిల్14(ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జేవిఆర్ఓసి లో ఘనంగా వేడుకలు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో తాను పడిన కష్టాలు, ఆయన యొక్క ఆశయాలు, ఆయన యొక్క ఆలోచనలు, ఆయన చేసిన సంస్కరణలు, అన్నీ కూడా అందరు తెలుసుకొని భవిష్యత్తు తరాలకు నిలిచారని, ఆయన రచించిన రాజ్యాంగమే భారతదేశం ఆదర్శంగా తీసుకుందని, దానివల్లే అన్ని హక్కులు సంక్రమించాయని, ఆయన ఆశయాలు మేరకు అందరం ఆయన బాటలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఎస్ఓఎం రాజేశ్వర రావు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సముద్రాల సుధాకర్,జేవిఆర్ఓసి ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, నర్సింహా రావు, ఇక్బాల్, శ్రీధర్, సుదర్శన్, ఐ. వి రెడ్డి,ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మట్టా పూజలు

**సత్తుపల్లి ఏప్రిల్14(ప్రజా జ్యోతి)**పట్టణంలోని జేవిఆర్ పార్క్ ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలని, అభివృద్ధి చెందాలని, ఆలయ నిర్మించిన తరువాత భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరిపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండి, దినదిన అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## కాకరవాయి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం తిరుమలాయపాలెం ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాల లింగయ్య, నల్లగట్టు చంద్ర కిరణ్,మొరపాక నాగయ్య, కొత్తపెల్లి మల్లయ్య, గుండాల మహేష్, దామర్ల కృష్ణ, కొత్తపల్లి నాగయ్య తదితరులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శులుగా కొప్పుల గోవిందరావు షేక్ అబ్దుల్ నబిల నియామకం



**చింతకాని ఏప్రిల్14 ప్రజా జ్యోతి ప్రతినిధి :**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శిగా నియమితులైన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, ఎస్.కె అబ్దుల్ నబీ లు నియామక పత్రంని ఈరోజు ఖమ్మం సంజీవరెడ్డి భవన్ నందు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,మరియు చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు చేతుల మీదగా అందజేశారు.. అనంతరం చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు ఇరువురికి సాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు రత్నాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతిరాల సురేష్ ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు గట్టిగుండె కిషోర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శ్యాం ప్రసాద్ బిజెపి నాయకుల కోటేశ్వ రావు ఆర్కుట్ల బాబురావు మరియు వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు పోతయ్య దానయ్య , జాన్ వినయ్, లాలయ్య నాగేంద్ర, బాబురావు, నాగేశ్వరరావు రమేష్ బాబు పాల్గొని మహనీయుడకు నివాళులర్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## కొత్తూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఏప్రిల్14(ప్రజా జ్యోతి)**కొత్తూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను,గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం దిశ,దశ మార్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగం ఆదర్శనీయమని, ఆయన కష్టపడిన పోరాటం,చేసిన ఫలితాలే మనందరం ఈరోజున అనుభవిస్తున్నామని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించే విధంగా,ఆయన స్ఫూర్తిని, ఖ్యాతిని తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మ, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## మహనీయుడుకు ఘన నివాళులు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:**భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. మండలం లోని వివిధ గ్రామాలలో పంచాయతీ, ఆయా పార్టీల కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలను వివరించారు. ఆచార్లగూడెం లో సర్పంచ్ కొలికపోంగు ఉప్పలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనాయిగూడెం లో దళిత సంఘాల ఆధ్వర్యంలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లిలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, ఎస్సె సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందరావు. బట్టపోతుల ప్రకాషం, కడీయాల నరేష్.. వివిధ పారీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో ఏదైనా సాధించవచ్చు

- **మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :**విద్య తో ఏదైనా సాధించవచ్చునని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. ఇంటర్ మీడియట్ ప్రధమ సంవత్సరం లో 470 మార్కులకు గాను, 462 మార్కెలు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన జంగిలి గౌతమ్ ను ఘనంగా సన్మానించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....చదువు ను కష్టపడి కాకుండా.. ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గౌతమ్ ఎంపీసీ లో 462 మార్కెలు సాధించి రాష్ట్ర స్థాయి లో నిలవటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇటు తల్లిదండ్రులకు, ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని.. ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాళోత్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, బీజెపీ మండలాధ్యక్షుడు సుధాకర్, గ్రామ పెద్దలు మాలోత్ అయోధ్య రామయ్య, ఠాగూర్సింగ్, రావెళ్ల కోటేశ్వరరావు, జాల నాగేశ్వరరావు, రామావరపు రామారావు, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిరాం హాస్పిటల్స్లో వైద్య రంగంలో కీలక విజయం

- **ప్రమాదకరమైన పారా క్వాట్ విష ప్రభావం నుంచి యువకుడి ప్రాణాలను కాపాడిన మల్టీ స్పెషాలిటీ వైద్య బృందం**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

అత్యంత ప్రమాదకరమైన పారా క్వాట్ (పారాక్వాట్ ) అనే విషపదార్థాన్ని సేవించిన ఒక రోగిని, వేగవంతమైన చికిత్స,వైద్య నిపుణుల సమన్వయంతో సాయిరాం హాస్పిటల్స్ వైద్య బృందం విజయవంతంగా కాపాడింది. పారా క్వాట్కు ప్రత్యేకమైన ప్రతివిషం (ఏంటి దోతే ) లేకపోవడం దీని మరణ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది అత్యంత క్లిష్టమైన కేసుగా పరిగణించబడుతుంది.రోగి తీవ్రమైన మెటబాలిక్ సమస్యలు మరియు లాక్టిక్ అసిడోసిస్లో ఆసుపత్రికి చేరాడు. పారా క్వాట్ విష ప్రభావం వల్ల సాధారణంగా అనేక అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉండటంతో, వైద్య బృందం గోల్డెన్ అవర్ లోనే అత్యవసర చర్యలు చేపట్టింది.జీవితాన్ని కాపాడేందుకు బహుళ దశల పోరాటం,ఈ విజయానికి ప్రధాన కారణం వివిధ విభాగాల వైద్యుల సమన్వయం డా. విజయేష్ వర్మ (నెఫ్రాలజిస్ట్)రోగికి వచ్చిన ఆక్యూట్ కిడ్నీ గాయం )ను సమర్థవంతంగా నియంత్రిస్తూ,మొదటి 3–4 గంటల్లోనే హీమోపర్ఫ్యూషన్ (హేమో పెర్ఫ్యూషన్ ) ప్రారంభించారు. ఈ ప్రక్రియ ద్వారా రక్తంలోని విషపదార్థాన్ని తొలగించడం అత్యంత కీలకంగా మారింది.డా. నాగార్జున, క్రిటికల్ కేర్ టీమ్ ఐసీయూలో 24 గంటల పర్యవేక్షణతో, రోగి శ్వాసక్రియ, ఇమ్యూన్ సిస్టమ్ను నిరంతరం పరిశీలించారు.డా.సునీల్ కుమార్ జంగాల (మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్) గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ట్రాక్ట్లో ఏర్పడిన తీవ్రమైన గాయాలను చికిత్స చేసి,ఎన్ జే (నాసోజీజునల్) ఫీడింగ్ ద్వారా రోగికి అవసరమైన పోషకాహారం అందించారు.డా. ప్రియాంక పెద్దిరెడ్డి (జనరల్ ఫిజీషియన్)రోగి శరీరం మొత్తం పరిస్థితిని స్థిరంగా ఉంచుతూ, 5వ రోజున వచ్చిన అక్యూట్ లివర్ (ఆకస్మిక లీవర్) సమస్యను విజయవంతంగా నియంత్రించారు.అలాగే, ఊపిరితిత్తుల్లో ప్రారంభమైన కెమికల్ న్యుమోనియా (విషపదార్థాల వల్ల వచ్చిన ఇన్ఫెక్షన్)ను కూడా సమయానికి గుర్తించి సరైన చికిత్స ఇచ్చారు.రికవరీ దిశగా ప్రయాణం చికిత్స సమయంలో రోగికి పారా క్వాట్ కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు (అల్వియోలైటిస్) మరియు కాలేయ సంబంధిత సమస్యలు ఎదురయ్యాయి.అయినప్పటికీ,వేగవంతమైన నిర్ణయాలు, సమయోచిత చికిత్స వారంలో 24 గంటలు పర్యవేక్షణతో రోగి స్థిరంగా కోలుకున్నారు.దాదాపు రెండు వారాలపాటు జరిగిన ఈ తీవ్ర పోరాటం అనంతరం, రోగి ఇప్పుడు పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్కు సిద్ధంగాఉన్నారు. నిర్వాహకుల ప్రశంస డా.స్వాతి జంగాల,చైర్మన్,సాయిరాం హాస్పిటల్స్, వైద్య బృందాన్ని ప్రశంసిస్తూ ఇలా అన్నారు.పారా క్వాట్ లు అత్యంత క్లిష్టమైనవి,సాధారణంగా ఫలితాలు అనుకూలంగా ఉండవు.ఈ విజయానికి ప్రధాన కారణం మల్టీడిసిప్లినరీ టీమ్ సమన్వయం. డా. సునీల్ కుమార్ జంగాల, డా. ప్రియాంక పెద్దిరెడ్డి,డా. విజయేష్ వర్మ, డా.నాగార్జునకు నా హృదయపూర్వక అభినందనలుఅన్నారు.

## గంగారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఏప్రిల్14(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ కార్యాలయములో భారత రాజ్యాంగ నిర్మాత,పేదల పాలిట పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , మహా మేధావిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికిసర్పంచ్ కాకర్ల రేవతి హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఅణగారిన ప్రజల తరపున ఒక విప్లవ వీరుడు జన్మించాడని, అప్పటివరకు మూగబోయిన అట్టడుగు వర్గాల ప్రజలకు గొంతుక ఉన్నదని,చిన్ననాటి నుండి ఆయన ఎదుర్కొన్న అవమానాలు భరించి,దేశ తలరాత తో సమానమైన భారత రాజ్యాంగాన్ని రాసే స్థాయికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేరుకున్నారని తెలియజేశారు. ఆయన స్ఫూర్తితోనే ఆయన కష్టపడి, సాధించిన విజయాలతో మనందరం ఈరోజు అనుభవిస్తున్నామని, అందరం ఆయనను ఆదర్శంగా తీసుకొని, పరిపాలన సక్రమంగా చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :**ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంగాపురతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోక్ణి పేర్కొన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ లో మంగళవారం చలి వేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ..రోజు రోజు కు పెరుగుతున్న వేసవి దృష్ట్యా ప్రజలు తాగునీటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎండలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏదైనా పనులు ఉంటే ఉదయం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. వడదెబ్బ అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు తేజావత్ నాగేశ్వరరావు, ధర్మా, డి.కృష్ణ, శోభన్ బాబు, వీరన్న, తేజావత్ కోటియా, గోప, భాను పాల్గొన్నారు.

# గడ్డిమందు సేవించి యువకుడు మృతి

**ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )**ముత్తారం గ్రామానికి చెందిన తాళ్ల సందీప్ (22), వృత్తిరీత్యా మెకానిక్, కొంతకాలంగా మానసిక స్థితి బాగోలేక కడుపు నొప్పి రావడంతో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఆవేశానికి లోనై గడ్డి మందు సేవించాడు.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని సమీపంలోని ఖమ్మంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. గంటల పాటు ప్రాణాపాయ స్థితిలో పోరాడిన సందీప్ చివరకు మంగళవారం తుదిశ్వాస విడిచాడు. ఈ ఘటన కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు.తండ్రి తాళ్ల రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మార్చురికి తరలించారు.ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

**››› కన్నీటి సముద్రంలో తండ్రి–మార్చురిలో హృదయ విదారక దృశ్యం**

మార్చురిలో కుమారుడి మృతదేహాన్ని చూసిన తండ్రి తాళ్ల రమేష్ ఆవేదనకు లోనై కన్నీరు మున్నీరయ్యాడు.చేతికి వచ్చిన కొడుకు ఇలా వెళ్లిపోతాడని ఊహించలేదు అంటూ విలపించిన ఆయనను చూసి అక్కడున్న వారందరూ కంటతడి పెట్టుకున్నారు.కుటుంబ సభ్యులు, బంధువులు ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయారు.

**››› కుటుంబం గొప్ప నిర్ణయం కొడుకు కళ్ళు దానం**



ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో కూడా కుటుంబ సభ్యులు గొప్ప మనసు చూపించారు.సందీప్ మరణానంతరం అతని కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాలని నిర్ణయించారు.వైద్యుల పర్యవేక్షణలో నేత్రాలను సేకరించి అవసరమైన వారికి పంపించారు.యువకుడి మరణం ఒకవైపు బాధను మిగిల్చినా, అతని నేత్రదానం ద్వారా మరొకరికి చూపు ప్రసాదించడం మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచింది.గ్రామంలో ఒకవైపు కన్నీళ్లు,మరోవైపు గర్వభావం వ్యక్తమవుతోంది.

# అంబేద్కర్ అందరివాడు

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, సర్పంచ్ మేదరటోని



**కారేపల్లి,ఏప్రిల్ 14,ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాలు,ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, సర్పంచ్ మేదర టోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక వర్గ నాయకుడు కాదు, దేశ నిర్మాణ కర్త, సామాజిక అసమానతలు, కుల వివక్షలు, ఆర్థిక వెనుకబాడుతనం వంటి అన్నిటిని సమూలంగా తొలగించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారు. ఆయన రచించిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది, ప్రతి పౌరుడికి సమాన హక్కులు అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన ఈ చట్టపరమైన వ్యవస్థ ప్రపంచంలోనే ఒక ఆదర్శంగా నిలిచింది, ప్రత్యేకంగా మహిళల హక్కుల కొరకు, పురుషుల ఏక ప్రతివతాన్ని, స్త్రీలు విడాకులు తీసుకునే హక్కు వంటి ముఖ్యాంశాలతో రూపొందించిన హిందూ కోడ్ బిల్లును ఆయన పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. ఇలా సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచి సమాజ అభివృద్ధికి కృషి చేసిన మహా మేధావిని అని కొనిఆడారు. ఆయన ఆసయా సాధన కోసము మనందరం పనిచేస్తే ఆయనకి మనమిచ్చే ఘన నివ్వాలని వారు పేర్కొన్నారు. సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్నివర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,సిపిఎం పార్టీ నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే. నరేంద్ర,మాల మహానాడు నాయకులుసోమందల నాగరాజు, ఆదేర్ల రామారావు,వార్డు సభ్యులు రావుల రాజశేఖర్,మేకల కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వై. ప్రకాష్, మేదర రాజా, బిజెపి నాయకులు అజ్మీర బిచ్చనాయక్, మాల మహానాడు సభ్యులు దానబోయిన సమ్మయ్య,జిలకర వెంకటాద్రి, తోగర శ్రీను,కొమ్ము ఉపేందర్,తడికమల్ల నరేష్,నందనూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కారేపల్లి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలో మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గేట్ కారేపల్లి గ్రామ పంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూసం ఎల్లయ్య, కార్యదర్శి కె. అనూష మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయానికి శిరస్మరణీయ స్నిహం అయిన అంబేద్కర్ ఆలోచనలు, కృషి, సుదీర్ఘ ప్రయాణం ఒక వర్గానికి ఒక కులానికో పరిమితమయ్యే అంశాలు కావు, ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి గురించి ఆలోచన చేసిన వ్యక్తి బాబాసాహెబ్ ఆయన ఆలోచనలతో నిర్మించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఒక ఆదర్శంగా నిలిచిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల సామేలు,గేట్ కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు, జక్కుల కుమారు, హనుమకొండ నాగేశ్వరరావు, పంచాయతీ పాలక మండలి సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కృషి ప్రతి ఒక్కరికి మార్గదర్శకం

- సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్



**బోనకల్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉండాలని రైతు సంఘం మొదటి డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, మండల కన్వీనర్ గుగులోతు నరేష్ అన్నారు. శనివారం బోనకల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి కృషి చేయడమే బిఆర్ అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ అంటరానితనాన్ని కుల వ్యవస్థ నిర్మూలన మహిళా ఉద్ధరణకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తన జీవితంలో అనేక అవమానాలను ఎదుర్కొని ఉన్నంత విద్యలను అభ్యసించి అనేకమందిని కూడగట్టి పలు పోరాటాలు తిరుగుబాట్లు చేశారన్నారు. చివరకు రాజ్యాంగాన్ని కూడా ఒక సాధనగా చేసుకొని ఈ సామాజిక ఆర్థిక సమానత్వం నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని నిర్మించాలని, లక్ష్యంతో పని చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో కుటుంబాలలో మోస్తున్న బాధ్యతల బరువుతో పాటు వారు ఎదురుకొన్న వివేక్ష లను ఆయన రచనలు ఎత్తిచూపారు. కార్మికులకు ఎనిమిది గంటలు పని ఉండాలని కృషి చేశారన్నారు. కార్మికులు ఆరోగ్య భద్రత కోసం ఇండియన్ ఫ్యాక్టరీల చట్టం ద్వారా పనిచేసే స్థలాలలో నిర్దిష్ట నిబంధనలు జవాబుదారితనం ఉండేలా చేశారు. కనీస వేతనాలు పావిడెంట్ ఫండ్ సౌకర్యం కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ చేయాలని ప్రతిపాదించడం నుండి ఎన్నో సదుపాయాలు కృషి చేశారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు, కెవిపిఎస్ నాయకులు ఉప్పర్ల శీను, భవన నిర్మాణ ముఠామేస్త్రిలు ఎస్కే మీరా, కోసూరు గోపి, పటాన్ చిన్న సైదా, పరచగాని శీను, మల్లెల కృష్ణ, జక్కుల శీను, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో జంక్ ఫుడ్ పై అవగాహన



**చింతకాని ఏప్రిల్ 14ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని గడివి అంగన్వాడి సెంటర్ లోజంక్ ఫుడ్ పై అవగాహన నిర్వహించారు.జంక్ ఫుడ్ వద్దు ఆరోగ్యం ముద్దు, చిరుధాన్యాలు తినటం పిల్లలకు ఆరోగ్యానికి మంచిది అని,జంక్ ఫుడ్ కు దూరం ఉంటూ పౌష్టికాహారం తినాలని తెలియజేశారు.జంక్ ఫుడ్ తినడం వల్లన ఉబకయం బారిన పిల్లలు పడుతున్నారు అని వివరించడం జరిగింది.ఈకార్యక్రమంలోఅంగన్వాడి టీచర్, చంద్రకళ ఆయా నాగమణి, పిల్లల తల్లిదండ్రులు,పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు.

## ఓరుగల్లు జరిగే పోరుగర్జనకు భారీగా తరలి వెళ్ళిన బి ఎస్ పి శ్రేణులు

- బి.ఎస్.పి పాలేరు నియోజకవర్గం కన్వీనర్ ఎన్నబోయిన రమేష్



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 14వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు భారత రాజ్యాంగం ఉన్నత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు పాలేరు నియోజకవర్గం నుండి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో హనుమకొండ లో కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే."బహుజన ఓరుగల్లు – పోరు గర్జన" సభ కు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నుండి బి.ఎస్.పి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు ఈ సభకు పాలేరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి నియోజకవర్గం అధ్యక్షుడు ఎన్నెబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యం లో కార్య కర్తలు, దినేష్, బొడ్డు పటేల్, కొత్త వెంకన్న గౌడ్, శీలం రామక్రిష్ణ యాదవ్, బండారు రాజు, చెరుకుపల్లి వీర శంకర్, చారు సుమంత్, కొమ్ము వీరబాబు, నేలమర్రి సురేష్, కాంపాటి ఉపేందర్, గుండె బోయిన యర్రయ్య యాదవ్ తరలి వెళ్ళారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- సర్పంచ్ హీరాలాల్.



**కారేపల్లి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ బానోతు హిరాలాల్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో మంగళవారం చేతి పంపు నిర్మాణం సర్పంచ్ భానోత్ హీరాలాల్ చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో మంచి నీటి నీ అందించే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నట్టు, దాని కోసం కావాల్సిన అన్ని చర్యలను ప్రణాళిక బద్ధంగా వెళ్తున్నట్టు, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరికి ఇబ్బంది లేకుండా శాశ్వత నివారణ మార్గ లను చేపట్టి పనులు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జరుపుల సందీప్, వాంకు డోత్ గిరిప్రసాద్, లాలు, రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి పది వేలు వితరణ.

- బెల్ కంపెనీ జియమ్ గుగులోత్ రవి.



**కారేపల్లి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయితీ అనంతారం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి కారేపల్లి గ్రామానికి చెందిన హైదరాబాద్ బెల్ కంపెనీ జనరల్ మేనేజర్, శ్రీరామ డైరీ ఫామ్ అధినేత గుగులోత్ రవినాయక్ మంగళవారం ఆలయానికి పది వేలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామస్తులు జిఎం రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, అజ్మీర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )**ముదిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వారోత్సవాల సందర్భంగా ముదిగొండ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ముదిగొండ మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కులం మతం రాజకీయ భేదాలు లేకుండా సమాన హక్కులు కల్పిస్తూ సమాన వేతనాలను కల్పిస్తూ రచించిన రాజ్యాంగాన్ని ఈనాడు పాలకులు తుంగలో తొక్కి బడా పెట్టుబడిదారులకు వీలుగా మారుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమాజాన్ని మార్చడం కోసం ఓటు హక్కును కల్పించారు స్వేచ్ఛ జీవితాన్ని గడపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ బిల్డింగ్ రంగ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి వీరబాబు నా రోజు బ్రహ్మచారి బిల్లింగ్ రంగ యూనియన్ జిల్లా నాయకులు చెట్టబోయిన వెంకటేశ్వర్లు నా రోజు ఈశ్వర చారి ఎస్కే మైబు మల్సూర్ సోమయ్య రవి అంతోటి రాజు నాగరాజు వెంకటేశ్వర్లు లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## యస్.బి.ఐ.టి.లో రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం నిర్వహించిన వేడుకలలో కృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం ఐకమత్యంగ నిలబడటంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మూలం అని కొనియాడారు.రాష్ట్రాలుగా,ప్రాంతాలుగా, భాషలుగా విడిపోయినప్పటికి బిన్నత్వంలో ఏకత్వం కేవలం బలమైన రాజ్యాంగం ద్వారా మాత్రమే సాధ్యమైందని తెలిపారు.పౌరుల సమానత్వంతో పాటు మహిళా హక్కుల సాధనలో డా బి.ఆర్.అంబేద్కర్ పోరాటం నేటి యువతకు ఆదర్శమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. సమాన వేతనం, మహిళలకు ప్రసూతి సెలవలు, 8 గంటల పనిదినాలు వంటి కీలక చట్టాలను తీసుకురావడంలో డా బి.ఆర్.అంబేద్కర్ కృషి అనిర్వచనీయమని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థను ఏర్పాటు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా నిలబెట్టింది డా బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు.కొలంబియా యూనివర్శిటి వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో సైతం డా బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని లైబ్రెరిలో ఏర్పాటు చేసి కీర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో డా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**తిరుమలాయపాలెం ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి)**తిరుమలాయపాలెం మండలం లోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు కొక్కిరేణి, ఎర్రగడ్డ, , దమ్మాయిగూడెం, బీరోలు, ఏలు వారి గూడెం , బచ్చోడు, జూపెడ, కాకరవాయి, సుబ్లేడు, హుందాపురం , పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం , జల్లేపల్లి, హైదర్ సాయి పేట రఘునాధపాలెం ఆయా గ్రామాల్లో సిపిఎం కెవిపిఎస్ ఎమ్మార్పీఎస్ టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ టిడిపి బి .ఎస్.పి వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వమని పేర్కొన్నారు పాల్గొన్న నాయకులు, అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని తెలిపారు సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు గ్రామాల వారీగా యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఎర్రగడ్డ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో కొమ్ము రమేష్ జానపద కళాబృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనేక చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు కార్యక్రమాలు శాంతియుతంగా, ఉత్సాహభరితంగా కొనసాగాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు జమ్మి జైపాల్ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ తుమాటి హాజరయ్యా నూకతోటి సాల్మన్ రాజ్ కొప్పుల రాజేష్ గ్రామ సర్పంచి ధరావత్ సుజాత ఉపసర్పంచ్ బుర్ర వాసు మాజీ ఎంపిటిసి గొల్ల లింగయ్య వార్డు సభ్యులు ఉండేటి ధర్మరాజు లింగంపల్లి సురేష్ వార నాగరాజు నేలమరి రాము కోలిచలం కవిత కోటయ్య 108 సిబ్బంది. సుబ్లేడు గ్రామ సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి, కాకరవాయి సర్పంచ్ గూడూరు ఉపేందర్ ,జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, బీరోలు సర్పంచ్ గుమ్మడి దేవ బిక్షం, ఎర్రగడ్డ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నిరన్ కుమార్,పిండిప్రోలు సర్పంచ్ కామల్ల సువార్త వీరభద్రం, వెదుళ్ల చెరువు సర్పంచ్ అరేంపల వినోద, మండల కార్యదర్శి వేగినాటి మంగతాయారు, లంజపల్లి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్, కొమ్ము నాగేశ్వరరావు, తిప్పారెడ్డిగూడెం గ్రామస్తులు కోడి లింగయ్య బీఎస్పీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ వెన్నెబోయిన రమేష్ కొమ్ము పూలే తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా బిఆర్.అంబేద్కర్ జయంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా టిడిపి నేతలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి. 'బాబాసాహెబ్'గా ప్రసిద్ధి చెందిన ఆయన, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. సామాజిక న్యాయం, ఓటు హక్కు, విద్య, అనేక మానవ హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని దేశానికి వారు చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్,కేతినేని హరీష్, వనమా వాసు,మల్లెంపాటి అప్పారావు,వాసిరెడ్డి భాస్కరరావు,నాగార్జున శ్రీనివాస్,చుండూరు రాజ రాజేశ్వరి, మందడపు సుధాకర్, రాయల కోటేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, గడిపుడి వెంకటేశ్వర్లు,బోయిన వెంకన్న, నామా ఉపేందర్, కర్నాటి అశ్వినీ కుమార్,బోడేపూడి రవి, వాడపల్లి బిక్షపతి,పెమ్మసాని హరీష్,దివాకర్, పరిటాల నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కండి

- **యువశక్తియూత్ సేవలు అభినందనీయం**

**బోనకల్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని, అదే అంబేద్కర్ కు ఇచ్చే సరైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, యువశక్తి యూత్ సలహాదారు ఏనుగు గాంధీ తెలిపారు. దేశ ప్రజలకు ఒక మహోత్తరమైన రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని, రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు హక్కుల కారణంగానే బడుగు బలహీన వర్గాలు పురోగతి సాధించాయని ఆయన తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతిని మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదుగు రాంబాబు అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభలో ఏనుగు గాంధీ మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అంబేద్కర్ శాంతి, సమైక్యత, పురోగమనాన్ని ఆకాంక్షించారన్నారు. రాపల్లి గ్రామంలో యువశక్తి నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని గాంధీ అన్నారు. రానున్న కాలంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో తోడ్పాటు అందిచండంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. యువశక్తి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. బోనకల్లోని శాంతినిలయం, దివ్యదయాల్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, డిహెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి యంగల ఆనందరావు, పుర ప్రముఖులు గంగవరపు ప్రసాద్, తోట చలపతిరావు, ఏనుగు జనార్ధన్, నల్లమల నాగేశ్వరరావు, మోదుగు శివ, మోదుగు భూలక్ష్మీ, వెంకటేశ్వర్లు, మోదుగు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు వెంకటకృష్ణ, జ్యోతి, గంగదేవర నరసింహరావు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల కేంద్రంలోని ముదిగొండలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మరియు పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్ రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్ పార్టీ సీనియర్ నాయకులు బంక మల్లయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం ఉద్యమకారుడు పోనుకుల కోటేష్ యాదవ్ నాయకులు ధనియాకుల వీరస్వామి తోటమల్ల గురుమూర్తి మోర్తాల సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ పడిశాల భద్రయ్య కొండ భాస్కర్ పోలిక పొంగ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- స్థానిక గ్రామపంచాయతీ అనుమతి లేదు
- నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు
- గ్రామ పంచాయతీకి స్థలం కేటాయించలేదు
- ఈ వెంచర్ కు డిటిసిపి పర్మిషన్ కూడా లేదు
- దందాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు
- అసలు మండల కేంద్రంలో ఏం జరుగుతుంది
- చర్చించుకుంటున్న స్థానికులు

# రియల్ దందా..?

## అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు...

**అనుమతి లేకుండా బోనకల్ మండల కేంద్రంలో వైరా- జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కన ఓ వెంచర్ వెలిసింది. ఈ వెంచర్ కు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని తెలుస్తుంది.? గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసుకోకుండానే వెంచర్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. ఎటువంటి అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనుమతి లేని ఈ వెంచర్ లో హద్దురాళ్ళను కూడా బాతి ప్లాట్లను కూడా అమ్మకం చేస్తున్నట్లు తెలుస్తుంది?.**

● బోనకల్, ప్రజాజ్యోతి

దీనితో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా అనుమతి లేని ఈ వెంచర్ లో ప్లాట్లు అమ్మి అమాయక ప్రజలను మోసం చేయాలని చూస్తున్నట్లు మండల కేంద్రంలో చర్చలు నడుస్తున్నాయి. ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అంటూ విమర్శలు కూడా వస్తున్నాయి. ఇలా అనుమతి లేకుండా వెంచర్ను ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు దందాలకు పాల్పడుతు కొనుగోలు దారులను మోసం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టరాజ్యంగా ఈ వెంచర్ ఏర్పాటు చేసినట్లు విమర్శలు వస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిపడుతుంది. ఇది ఎక్కడో గొందు సందుల్లో ఉన్నది అనుకుంటే పొరపాటు. స్వయాన స్థానిక బోనకల్ మండల కేంద్రంలో వైరా – జగ్గయ్యపేట ప్రధాన రహదారి లో ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న వెంచర్ ఇది. మండల కేంద్రంలో ఇంత జరుగుతున్న అధికారులు చూసీచూడనట్లుగా ఉండడంపై పలు విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ అనుమతి లేని వెంచర్ కు నాలా కన్వర్షన్ ఒకటే ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామపంచాయతీ అనుమతి లేదు. మరి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఈ వెంచర్ ను ఎలా ఏర్పాటు చేశారు.? నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ అనుమతులు లేకుండానే ప్లాట్లు చేసి అమాయక ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది.? ఒక వ్యక్తి సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవాలన్న గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలి. కానీ గ్రామపంచాయతీ అనుమతి తీసుకోకుండానే ఈ వెంచర్ను ఏర్పాటు చేశారంటూ చర్చలు జోరుగా నడుస్తున్నాయి. ఎటువంటి అనుమతి లేని ఈ వెంచర్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**››› డిటిసిపి నిబంధనలు లేకుండానే వెంచర్ ఏర్పాటు..**

డిటిసిపి నిబంధనలు లేకుండానే ఈ వెంచర్ ఏర్పాటు చేసినట్లు కూడా తెలుస్తుంది. నిబంధన ప్రకారం వెంచర్ ఏర్పాటు చేసే ప్రదేశంలో రహదారులు, నీటి వసతి, డ్రైనేజ్ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామపంచాయతీకి కొంత స్థలం కేటాయించాలి. ఈ పనులన్నీ పూర్తయిన తర్వాత డిటిసిపి బృందం పరిశీలించి వెంచర్ ఏర్పాటు చేసిన యజమానికి డిటిసిపి పర్మిషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఆ యజమాని డిటీసీపీ పర్మిషన్ తీసుకున్న తర్వాత వెంచర్లో ఫ్లాట్ల అమ్మకాలు చేపట్టాలి. కానీ ఇక్కడ అవి ఏమి జరగటం లేదని తెలుస్తుంది.? ఈ వెంచర్లో నిబంధనలకు విరుద్ధంగా హద్దురాళ్లను బాతి ప్లాట్ల అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.? అధికారుల కళ్ళుగప్పి ఈ వెంచర్ ఏర్పాటు చేయడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా బోనకల్ మండల హెడ్ క్వార్టర్ లో ఇంత జరుగుతున్న అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.? ఇకనైనా అధికారులు స్పందించి అనుమతి లేని వెంచర్ పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.?

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన టీఎస్ యుటిఎఫ్



**మధిర ప్రజా జ్యోతి** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు అంబేద్కర్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీఎస్ యుటిఎఫ్ నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు మధిర మండల ప్రధాన కార్యదర్శి ఇ. వీరయ్య లు మాట్లాడుతూ, 135 సంవత్సరాల క్రితం మహారాష్ట్రలోని ఒక నిన్న జాతి కులంలో జన్మించి అడుగడుగునా అవమానాలు ఎదుర్కొని సమాజంలో ఉన్న బడుగు బలహీన నిమ్న వర్గాల వారికి సమన్యాయం జరగాలని, చివరి వరకు పోరాడిన భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ ప్రజలకు ఎటువంటి రాజ్యాంగం అవసరమో అటువంటి అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి పజేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని వారు కొనియాడారు. నేడు సమాజంలో ఉన్న బడుగు, బలహీన, నిమ్నవర్గాల వారు అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగంలో అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు అంబేద్కర్ ముందు చూపుకు నిదర్శనమని వారన్నారు. నేటి సమాజంలో అనేక అసమానతలు పొడచూపుతున్నాయని, వాటిని రూపుమాపడానికి అంబేద్కర్ బోధించిన సూత్రాలు,రాజ్యాంగ విలువలు నేటి ఉపాధ్యాయులు తరగతుల్లో విద్యార్థులకు తెలియజేయాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా భారతదేశంలో కొన్ని శక్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నాయని... భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడు మీద ఉందని వారు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటామని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు టీఎస్ యుటిఎఫ్ నాయకులు పూల మాలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రాంతీయ కార్యాలయ ట్రెజరర్ మహమ్మద్ రఫీ, మండల కోశాధికారి బి. చెన్నయ్య ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్లా రాజు, టాప్రా జిల్లా మరియు డివిజన్ నాయకులు మీరా ఖాన్, ఆర్ లక్ష్మణరావు, తలుపుల సాంబయ్య, ఎం ఆశీర్వాదం, బి ప్రభాకర్ ధనిశెట్టి భాస్కరరావు, నాయకులు లంక నాగేశ్వరరావు, బొబ్బిలపాటి రమేష్ బాబు ఓట్ల కొండలరావు, షేక్ లాల్ అహ్మద్, డి మహేందర్ కుమార్ వి సాంబయ్య, కే ఆదాం సాధు సమాధానం, ఎం విజయ్ కుమార్, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర స్వామి ,వై చిన్ని ,చైతన్య , నీలం సైదారావుజె . లక్ష్మణ్,ఈ సుధాకర్ ,కే రవికుమార్ తదితరులు నివాళులర్పించారు.

## రాజ్యాంగం జోలికొస్తే తరిమికొడతాం....సీపీఎం

- **అట్టహాసంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు మతోన్మాద శక్తులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని రాజ్యాంగం జోలికొస్తే తరిమి కొడతామని ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,సీఐటీయూ రాష్ట్ర నాయకులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట,తెల్దారు పల్లి,ఇందిరమ్మ కాలనీ, ఏదులాపురం,గుదిమళ్ళ, వెంకటగిరి,గుర్రాలపాడు,మద్దులపల్లి,ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు,ఎం. వెంకటాయపాలెం,అరేంపుల,పొన్నెకల్,చింతపల్లి,కామంచి కల్,అరేకొడు తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను సీపీఎం,కేవీపీఎస్,సీఐటీయూ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... అంబేద్కర్ జీవిత ఆశయాలను,త్యాగాలను ప్రజలకు వివరించారు.బహుజనులందరూ ఐక్యమై రాజ్యాధికారంలోకి రావాలని,ప్రతి ఒక్కరు ఉన్నత చదవటమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు యువతీ,యువకులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు పాపిట్ల సత్యనారాయణ, పగిడిపల్లి వెంకట్రావు,అరేంపుల ఉపేందర్,నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,ఏటుకూరి ప్రసాదరావు,భూక్య నాగేశ్వరరావు,కృష్ణ,పొన్నం వెంకట రమణ,అద్దంకి యాలాద్రి,సర్పంచ్ లు మాలోత్ హరి,అరేంపుల రమాదేవి,వేగినాటి విజయ్,కోటి శ్రీనివాసరావు,వార్డ్ కౌన్సిలర్లు ఉరడీ హైమావతి,గూదే మల్లయ్య,కారుమంచి గురవయ్య,చామకూరి రవి,ధనియాకుల రామయ్య,పెరుమాళ్ళపల్లి శ్రీనివాసరావు,పొన్నెకంటి అనిష్,విజయ్ రెడ్డి,జింక బాలరాజు,నందిగామ నాగరాజు,శానం వీరబాబు,గుంటి వెంకన్న,దూలం యాదయ్య,నాగ శ్రీనివాసరావు,ప్రవీణ్, జక్కుల ప్రకాష్,చంటి, పున్నం సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీకి ధన్యవాదాలు తెలిపిన పేరుపల్లి ప్రజలు

- నాయకులు రావూరి శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు.



**కారేపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాంరెడ్డి నిధుల నుండి సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామానికి మంజూరు చేసిన హ్యాండ్ బోర్ పనులను మంగళవారం సర్పంచ్ బానోతు పద్మావతి కొబ్బరికాయ కొట్టి బోర్ పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు చేసిన వినతిని గౌరవంగా పరిగణించిన ఎంపీ ఈ హ్యాండ్ బోర్ ను మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,అజ్మీర కవిత,గుంపెన పల్లి మమత,బానోత్ వీరభద్రు ,ఎండి మౌలాలి,గ్రామ పెద్దలు , వివిధ పార్టీ నాయకులు,రావూరి శ్రీనివాస రావు, వెములూరి కోటాచారి,పులకాని సత్తి రెడ్డి, మద్యానపు శ్రీను, కెలోత్ శ్రీను,కంచర్ల శ్రీనివాస రెడ్డి, మేడ వెంకన్న, బుడిగ సత్యనారాయణ, బుడిగ రామయ్య, నల్లమోతు కోటేశ్వరరావు, మేస్త్రీ శ్రీను, గణపరపు లక్ష్మీనారాయణ, ఉప్పుగల్ల శ్రీను,బండారి నాగేశ్వరరావు, మద్యానపు సుధాకర్, పెద్దిరాజు ఫణి, పత్తేం నవీన్, మద్యానపు వెంకటేశ్వర్లు, తేనే వీరయ్య, తెలగొర్ల బద్రి,రాయల శ్రీను, రిషి,పాషా, జాని,సిరికొండ యాకూబ్, పప్పుల శేఖర్, స్థానిక నాయకులు పాల్గొని తమ గ్రామ అభివృద్ధికి ఎంపీ అందిస్తున్న సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తిర్లాపురంగ్రామంలో జంక్ ఫుడ్పై అవగాహన కార్యక్రమం

**చింతకాని ఏప్రిల్ 14ప్రజాజ్యోతి ప్రతినిధి :**చింతకాని మండల పరిధిలో తిర్లాపురంగ్రామంలో మంగళవారం రోజు అంగన్వాడి సెంటర్ నందు తిర్లాపురంగ్రామంలో జంక్ ఫుడ్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జంక్ ఫుడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం, ప్యాకెట్ ఆహార పదార్థాల (బర్గర్లు, చిప్స్, నూడుల్స్) వల్ల కలిగే ప్రమాదాలను వివరించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, నివాస ప్రాంతాల్లో పిల్లలు, తల్లిదండ్రులకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు (పోషకాహారం) మరియు "ఈట్ రైట్ పథకంపై అవగాహన ప్రధాన లక్ష్యం పిల్లలు మరియు గర్భిణీలలో పోషకాహార లోపాన్ని నివారించడం, ఊబకాయం మధుమేహం, గుండె జబ్బుల గురించి హెచ్చరించడం.అనారోగ్య కారణాలు: జంక్ ఫుడ్లో అధిక చక్కెర, ఉప్పు, మరియు హానికరమైన ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయని వివరించడం.ప్రత్యామ్నాయాలు జంక్ ఫుడ్కు బదులుగా ఇంటి భోజనం, పండ్లు, కూరగాయలు, మరియు పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడం. వీటి ద్వారా నియంత్రణ పాఠశాల, అంగన్వాడి క్యాంపస్లలో 50 మీటర్ల పరిధిలో జంక్ ఫుడ్ విక్రయాలను నిషేధించడం మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలపై అవగాహన కల్పించారు.అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం మాట్లాడుతూ..జంక్ వద్దు – ఆరోగ్యం ముద్దు!ప్యాకెట్ ఆహారం వదిలేద్దాం – ఆరోగ్యవంతులవుదాం!
మన ఇంటి రుచులు – మన పిల్లల ఆరోగ్యానికి మెరుగులు!చిరుధాన్యాలు తిందాం – సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుదాం జంక్ ఫుడ్ దూరం పెడదాం – పౌష్టికాహారం స్వీకరిద్దాం.అనే నినాదాలతో పిల్లలతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, ఆశ వర్కర్ చాపలమడుగు రాణి, హెల్త్ ఏఎన్ఎం, రాజ్యం, నాలుగో వార్డ్ సభ్యుడు చాపలమడుగు మధు,ఆయా గోగుల అంజమ్మ,మదర్స్,గోదా దీపిక,గోగుల శిరీష,గోగుల లక్ష్మీ,అంగన్వాడీ పిల్లలు, ఐతం కిషోర్, మరీదు నాగభూషి, మరీదు రామ్ లక్ష్మణ్, చింతల రామకృష్ణ, చాపలమడుగు నరేష్,చాపల మడుగు సతీష్, చాపలమడుగు మనోజ్, ఐతం అన్వేష్, చాపల మడుగు జోగయ్య , యువతీ యువకులు, యూత్ పిల్లలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలి చైర్మన్ ధరావత్



**కల్లూరు, ఏప్రిల్ 14: ప్రజా జ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిందని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. మంగళవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో జంగం నరసింహారావు ఆధ్వర్యంలో, గ్రామస్తుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, చిన్న గ్రామమైనా అంబేద్కర్పై ఉన్న అభిమానంతో విగ్రహాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి, అన్ని కులాలకు సమాన హక్కులు కల్పించారని తెలిపారు. ఓటు హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛ, కులమతాలను గర్వంగా చెప్పుకునే హక్కు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఆ హక్కుతోనే మోహన్ నాయక్ వార్డు నెంబర్ గా సర్పంచ్ గా ప్రస్తుతం చైర్మన్గా ఎన్నుకోబడ్డానని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం మన రాజ్యాంగ స్ఫూర్తిని స్వీకరించాయని, అలాంటి మహనీయుడి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి జినుగు మరియన్న కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల, గుండ్ల పుల్లారావు, యాస నాగమణి శ్రీకాంత్, గ్రామస్తులు వాడపల్లి శ్రీనివాసరావు పెరుమళ్ళ రాంబాబు సతీష్ శరత్ సురేష్ బాలరాజు జంగం యాకోబు స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## నవభారత నిర్మాణానికి బాటలు వేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ఎమ్మార్పీఎస్ నాయకులు కిన్నెర రమేష్



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి )**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీ ఎస్ మండల నాయకులు కత్తుల సురేష్ కిన్నెర రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కిన్నెర రమేష్ మాట్లాడుతూ అసమానతలతో నిండి ఉన్న భారతదేశంలో ప్రజలకు సమానత్వ హక్కులను కల్పించి నవభారత నిర్మాణానికి బాటలు వేసిన అంబేద్కర్ అనిచివేయబడిన కోట్లాదిమంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపారని రమేష్ అన్నారు దేశంలో అన్ని వర్గాల ప్రజలు సమానమైన అభివృద్ధిని హక్కులని సాధించాలని కోరుకున్న అంబేద్కర్ అందరివాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కిన్నెర రమేష్ తెలిపారు.

## నవతరం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా నవతరం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు ఈ సందర్భంగా నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య సౌధానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడని దళిత బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన అభ్యుదయ వాది భారతీయుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన యొక్క ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం శ్రమించిన అంబేద్కర్ అందరివాడని సామాజిక అసమానతలు, కులవివక్షాలు, ఆర్థిక వెనుకబాటుతనం రూపుమాపడానికి అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ అన్ని కులాల, మతాల, వర్గాల, అన్ని ప్రాంతాల ప్రజల నాయకుడు అని లోకేష్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో వీరుల పాడు ఎస్సై అభిమన్ నాయక్ నవతరం ప్రధాన కార్యదర్శి గద్దల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు కొర్లపాటి శ్రీనివాస రావు, ట్రెసరర్ సగుర్తి ముత్యాల రావు, కార్యదర్శి కోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బోనకల్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ):**రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నాయకులు ఆయన సేవలను స్మరించుకొని బోనకల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని, ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని నేతలు ఆయన కీర్తిని చాటారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గద్దల వెంకటేశ్వర్లు , పిల్లెం వెంకటేశ్వర్లు, కంచర్ల బాబు, అంతోటి శ్రీను, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు , బిఆర్ఎస్ బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, నాయకులు కోనకంచి నాగరాజు, పారా ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, షేక్ బాజీ తదితరులు ఉన్నారు.

## 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :**భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో లోనికి మంగాపురం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోకా రాణి , చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతకు ఆయన జీవితం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... సమాజంలో అసమానతలు తొలగించడానికి అంబేద్కర్ చూపిన మార్గం అనుసరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. విద్య, చట్టం ద్వారా సాధికారత సాధించాలన్న ఆయన సందేశం నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , రాధాకృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సుదర్శన్ యువత తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 135 వ జయంతి కార్యక్రమం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనైనది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి.ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి, స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గసభ్యులకు, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందచేసి సభ్యులచే ప్రమాణం చేయించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.అనంతరం అంబేడ్కర్ భవన్ లో సహపంక్తి భోజనం చేసినారు.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మొదటిసారిగా ఈ పదవుల్లో నియమితులై, ప్రమాణ స్వీకారం చేసి నియామక పత్రాలు అందుకోబోతున్న మీ అందరికీ కూడా అభినందనలు.మిత్రులారా కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలోనే కాదు, యావత్ ప్రపంచంలో సుదీర్ఘంగా పోరాటం చేయడమే కాకుండా, ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టడమే కాకుండా, స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా ఈ దేశానికి దశ-దిశ చూపిస్తూ గుండు సూది కూడా తయారు కానటువంటి భారతదేశంలో, ఇవాళ ప్రధానమంత్రులు ముందుండి పంపిన రాకెట్ల వరకు తయారు చేసే క్రమంలో కాంగ్రెస్ పార్టీ అమోఘమైనటువంటి పాత్ర నిర్వహించిందని చెప్పడానికి ఏమాత్రం అతిశయోక్తి కాదు. మిత్రులారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కోట. ఇప్పుడు కాదు, ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నా అండగా నిలిచింది ఖమ్మం జిల్లా. ఇవాళ నియామక పత్రాలు అందుకుంటున్న మీరు, జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఒక గౌరవప్రదమైన హోదాలో పోతా ఉన్నారు. మీకు తెలవాలి. ఈ దేశానికి ప్రధానమంత్రి అయినటువంటి పి.వి. నరసింహారావు ఒక బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా రాజకీయ అరంగేట్రం చేసి ఈ దేశానికి ప్రధానమంత్రి కాగలిగినాడు. ఇవాళ మల్లికార్జున ఖర్గే, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఒక చిన్న తాలూకాకి బ్లాక్ కాంగ్రెస్‌లో ఆయన కూడా కార్యదర్శిగా పని చేసిన సందర్భం. కాంగ్రెస్‌లో ఒక మెట్టు దొరికితే,అంతిమ మెట్టు ఏదో ఆ భగవంతుడు నిర్ణయిస్తాడు మిత్రులారా. ఇవాళ గొప్ప పదవిలో, ఒక బాధ్యత గల పదవిలో మీరు నియమితులైనారు.ఇవాళ మీ ప్రమాణ స్వీకారం ఒక శుభ దినాన జరుగుతా ఉంది.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ఇవాళ ఖమ్మంలో మీరు ప్రమాణ పత్రాలు అందుకునే అవకాశం (దక్కింది). ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి, ఈ దేశ రాజకీయ మూమెంట్‌కు ఒక దశ-దిశ చూపిన మహానుభావుడి జయంతి రోజున ఖమ్మం జిల్లాలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటా ఉన్నాం. 11 గంటలకే రావాలి, అంబేద్కర్ కి నివాళులర్పించాలి కాబట్టి, మాన్య ఉప ముఖ్యమంత్రి భట్టి నేను హైదరాబాద్ లో నివాళులర్పించే కార్యక్రమంలో లేట్ అయినందున ఆలస్యంగా వచ్చినాం. చాలామంది మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి ఉన్నా సమయం లేదు కాబట్టి పెద్దలతో మాట్లాడిస్తాం.మిత్రులారా ఇంకా నేను ఇంత దూరం ఇక్కడికి రావడానికి కారణం... రాహుల్ గాంధీ , ఖర్గే ఒక మాట చెప్పినారు. 'ఈ దేశానికి గుండెకాయ కాంగ్రెస్ పార్టీ. ఆ కాంగ్రెస్ పార్టీ గుండెకాయ ఎక్కడ ఉంటుంది అంటే గ్రామాల్లో ఉంటుంది' అనే మాట. ఈ గ్రామాల్లో ఉండే గుండెకాయను భద్రపరుచుకోవాలి. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఇస్తది. మిత్రులారా పార్టీ లేకుంటే ప్రభుత్వం లేదు, ప్రభుత్వం లేకున్నా పార్టీ ఉంటది. పార్టీయే ప్రామాణికం అని నమ్మే వ్యక్తుల్లో నేను మొదటిగా ఉంటాననే మాట ఈ సందర్భంగా మనవి చేస్తా ఉన్నాను.ఇవాళ మా ముందర ఉన్నవారు పదేళ్ల కాలంలో గౌరవనీయులు భట్టి గారు, పొంగులేటి చెప్పినట్టు మీరు గనుక కష్టపడకుండా ఉంటే, మీరు గనుక జైళ్లకు పోకుండా ఉంటే, లాఠీ దెబ్బలు తినకుండా ఉండి ఉంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చేది కాదు అనే మాట నేను మీ ముఖంగా గర్వంగా చెప్తా ఉన్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారైనా,మంత్రులైనా,నేను ఎమ్మెల్సీ అయినా... ఇదంతా మీ కాయకష్టం వల్లే అయిందనే మాట కూడా ఈ సందర్భంగా నేను గుర్తు చేయదల్చుకున్నాను.మిత్రులారా కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి దశ చూపుతున్న తరుణంలో, గొప్ప రాజ్యాంగం - ఈ దేశమే గర్వించే రాజ్యాంగం కాదు యావత్ ప్రపంచం గర్వించే రాజ్యాంగం ఇచ్చిన అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించిన తీరుని ఇవాళ ఒకసారి మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగాన్నే సమూలంగా మార్చి,కి అనుకూలమైనటువంటి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని కుటిల ప్రయత్నం చేసిన సందర్భంలో, ఈ దేశంలో ఉన్నటువంటి పౌరులందరూ ముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణులు దాన్ని ప్రతిఘటించిన తరుణం. లేకుంటే రాజ్యాంగాన్ని కూడా మార్చుకోవాలని చూసిన తరుణం. పేదవాడి గోడు పట్టలేదు కేంద్ర ప్రభుత్వానికి. కేవలం పెద్దలని పెంచడమే ధ్యేయంగా ముందుకు పోతున్న తరుణంలో, రాహుల్ గాంధీ ఎక్కడా జంకకుండా,వణకకుండా భారత్ జోడో యాత్ర చేసి ఈ దేశాన్ని భౌగోళికంగా,సామాజిక పరంగా,ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి స్థితిగతుల పరంగా చదవగలిగినారు.శాస్త్రీయపరంగా చదువుకున్నాడు కాబట్టే ఆయన పాదయాత్ర నుండి వచ్చిన నినాదమే జిస్కి జిత్ని ఆబాది ఉస్కి ఉత్ని భాగీదారి దాన్ని స్వరూపంగా సాకారం చేసిన రాష్ట్రం ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రం. కుల సర్వే చేసింది.రేవంత్ రెడ్డి ఒక రెడ్డి బిడ్డ అయి ఉండి కూడా, రాహుల్ గాంధీ ఆకాంక్షను పూరిస్తూఈ దేశంలో 95 ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో ఆనాడు బ్రిటిష్ వారు చేస్తే, మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం భట్టి నాయకత్వంలో మనం కుల సర్వే చేసి ఈ దేశానికి ఒక రోడ్ మ్యాప్‌గా నిలిచామనే మాట కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మిత్రులారా కాంగ్రెస్ పార్టీకి ఉన్న గొప్పతనం... కులాలకి, మతాలకి, ప్రాంతాలకి అతీతంగా అందరినీ అక్కున



పెట్టుకొని నెత్తిన పెట్టుకునే పార్టీ. ఆ పార్టీలో సభ్యత్వం దొరకడమే మహా భాగ్యమనుకున్న తరుణంలో మీకు ఈ పదవులు వచ్చాయి.రెవెన్యూ మంత్రి చెప్పినట్టుగా మన బాధ్యత ఏంటి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీ కష్టం వల్ల కాంగ్రెస్ పార్టీ వచ్చింది. ఎన్నికలకు ముందు ఏ ఏ వాగ్దానాలు ఇచ్చామో మనకు తెలుసు. పొంగులేటి పార్టీలో చేరిన సందర్భంలో నేను ఖమ్మంకు రావడం జరిగింది. అదే సందర్భంలో భట్టి యొక్క పాదయాత్ర ముగింపు సందర్భంలో ఇక్కడకు రావడం జరిగింది.ఆనాడు మనం ఇచ్చిన మాట ఏది తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇవాళ చారిత్రాత్మకంగా తీసుకున్నటువంటి సన్నబియ్యం కార్యక్రమం కావచ్చు, 200 లోపు యూనిట్లు కాల్చుకుంటే ఫ్రీ కరెంటు కావచ్చు, రైతు భరోసా కావచ్చు, బోనస్ కావచ్చు ఏ పరిస్థితిలో ఇస్తున్నామో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉన్నది.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక ఆలోచనా విధానం లేకుండా, ఒక దూరదృష్టి లేకుండా, ఒక విజన్ లేకుండా అడ్డగోలుగా అప్పులు చేసి 8 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఆ అప్పుకు వడ్డీ ఇన్స్టాల్మెంట్ కడుతూ సంక్షేమ పథకాలేవీ జారవిడచకుండా ముందుకు తీసుకెళ్తున్న తరుణం మిత్రులారా. మా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కి ముందు బీపీ, షుగర్ ఉందో లేదో తెలియదు కానీ, ఆర్థిక మంత్రి అయిన తర్వాత ఆ రెండు వచ్చి ఉంటాయి. లెక్కలేసి,తీసి,కూడి,మైనస్ చేసి నానా ఇబ్బంది పడుతూ రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్న తీరుని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉన్నది.8 లక్షల కోట్లు దేనికంటే అప్పు చేశాడు, ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యాడు. నిన్నగాక మొన్న ఒక స్టేట్మెంట్ - కేటీఆర్ పాదయాత్ర చేస్తారంట. కేటీఆర్ పాదయాత్ర కాదు కదా పండి పొర్లినా ప్రజలు మిమ్మల్ని క్షమించరు. కారణం కారణం మీ చెల్లె చెబుతా ఉంది నిన్న - కవితమ్మ. కారణం మీ చెల్లె చెబుతా ఉంది... ఏ రకంగా మీరు ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేశారు, ఏ రకంగా ఈ రాష్ట్రాన్ని దోచుకున్నారు, అన్న ఏ రకంగా వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నాడు, మేనబావ ఏ రకంగా ఆస్తులు సంపాదించుకున్నాడు, సంతోష్ రావు ఏ రకంగా సంతోషంగా ఉన్నాడో ఇవన్నీ కూడా మీ చెల్లె చెబుతా ఉంది. పాదయాత్ర చేసే ముందు మీ చెల్లె స్పందించిన ప్రశ్నలకి జవాబు చెప్పి పాదయాత్రకు పోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని, ఇవాళ సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని పెద్దలు విక్రమార్క గారు చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు.మిత్రులారా, ప్రజల మిత్రులారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అన్నాడు,ఖమ్మం జిల్లాలో ఎంతమందికి ఇళ్లు వచ్చాయి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. దొడ్డు బియ్యం అన్నాడు, ఎంత స్మగ్లింగ్ జరిగింది, ఎంతమంది టిఆర్ఎస్ నాయకుల జేబులు నిండాయో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రతిదీ మోసం, ప్రతిదీ శాంపిల్. శాంపిల్ సర్కార్ నడిపినాడు. రాష్ట్రాన్ని కుదేలు పెట్టాడు, 8 లక్షల కోట్లు అప్పు చేశాడు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు కడితే సంవత్సరంన్నర, రెండు సంవత్సరాలకే కుంగిపోయింది.కారణం ఏమిటి నాసిరకమైనటువంటి కట్టడాలు, కాంట్రాక్టర్ల జేబులు నింపడాలు. మిత్రులారా, నెహ్రూ గారి విజన్‌తో ఈ దేశంలో భాక్రా నంగల్ ప్రాజెక్ట్,నాగార్జున సాగర్ ప్రాజెక్ట్, శ్రీశైలం ప్రాజెక్ట్, పోచంపాడు ప్రాజెక్ట్ కట్టాం. 60-70 ఏళ్లు అయింది, గీత కూడా పడలే. అది. దేశం మీద నమ్మకం, దేశం మీద భక్తి నోట్లో నిమ్మకాయ పెట్టుకున్నారా మీరు? ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకొని, అధికారం పోయేసరికి చేపపిల్ల బయటేసి కొట్టుకుంటూ మళ్ళీ అధికారం రావాలని తహతహలాడుతా ఉన్నారు.ఖమ్మం అడ్డాగా చెప్తా ఉన్నా మిత్రులారా. వచ్చే ఎన్నికలే కాదు,మళ్ళీ వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తది. ఈ నిమిషం జరగకున్న ఫలంగా ఎన్నికలు జరిగితే 100కు పైగా సీట్లు గెలుస్తాం. కారణం మనం ఇస్తున్న సంక్షేమం, కారణం మనం ఇస్తున్న అభివృద్ధి. ఇంగ్లీష్ బాగా మాట్లాడే కేటీఆర్ ఇన్ని విదేశాలు తిరిగారు, 10 వేల కోట్లైనా విదేశీ పెట్టుబడి తెచ్చినాడా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి ముఖ్యమంత్రి , డిప్యూటీ ముఖ్యమంత్రి , మంత్రులు వివిధ శాఖల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తే 5 లక్షల 78 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు వచ్చినాయి. ఇది కాంగ్రెస్ మార్కు పాలన. విదేశీ పెట్టుబడులు ఒకవైపు, అభివృద్ధి మరోవైపు, సంక్షేమం..ఈ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమం నాకు తెలిసి ఈ భారతదేశంలో ఎక్కడా ఇవ్వట్లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వట్లేదో ఒకసారి ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉన్నది. మిత్రులారా, భట్టి నేను,పొంగులేటి అందరం కూడా బీహార్ లో పోయాం. బీహార్ ఎన్నికల్లో తిరిగాం. అక్కడ దొరికే మిత్రులారా ఒక్క నిమిషం అమ్మ అక్కడ దొరికే సంక్షేమం ఏంటో తెలుసా? ఇంటికి 8 కిలోల దొడ్డు బియ్యం తప్ప ఇంకొక సంక్షేమమే లేదు. ఇవాళ మనం ఇస్తున్న సంక్షేమం బీద ప్రజానీకాన్ని కడుపు నింపుతా ఉన్నాం.ఇలా బీజేపీ చెప్పే దేవుడి మాటలు, దేవుళ్ళ పేర్ల మీద ఓట్లు అడిగే రకరకాలుగా మోసం చేసే మాటలు వినే పరిస్థితిలో ఈ రాష్ట్రం లేదు. పేదవాడు అడుగుతా ఉన్నాడు 'నా ఇంటికి ఏం లబ్ధి జరుగుతా ఉంది.నా పిల్లల భవిష్యత్తు ఏంటి అని అడుగుతా ఉన్నారు. పిల్లలకు విద్య అయినా, పిల్లలకు ఉద్యోగమైనా, ఈనాడు మీకు ఇల్లైనా, కడుపు నిండా తినే భోజనమైనా పెట్టే కార్యక్రమం ఓన్లీ కాంగ్రెస్ పార్టీయే చేస్తది అనే మాట ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉన్నది. వేదిక పైన అందరం కూడా దేవుణ్ణి పూజ చేసుకుంటాం. శ్రీరాముని పూజిస్తాం, శివుణ్ణి పూజిస్తాం,అమ్మవారిని పూజిస్తాం. కానీ దేవుళ్ళ పేర్ల మీద ఓట్లు అడగం. పని చేసి ఓట్లు అడుగుతాం, ఏ పని చేస్తామో చెప్పి ఓట్లు అడుగుతాం, మాట నిలబెట్టుకుంటాం. ఆ మాట నిలబెట్టుకునే తత్వం ఉంది కాబట్టే మాట ఇచ్చిన సోనియా గాంధీ ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది. మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఇవాళ సంక్షేమం ఇస్తా ఉన్నారు. ఎంత కష్టమైనా, నష్టమైనా ఓర్చుకొని బీద ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమాన్ని ఇస్తా ఉన్నాం. అందుకే అంత గట్టిగా నేను చెప్పగలుగుతున్నా.. మళ్ళీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే వస్తది,మళ్ళీ మళ్ళీ వస్తది. ఇక్కడ రావడమే కాదు, దేశంలో రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేసుకుంటాం అనే మాట కూడా ఈ సందర్భంగా మనవి చేస్తా ఉన్నాను. మిత్రులారా, మొదటి నుంచి చెప్పినట్టుగా ఖమ్మం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంది.ఇవాళ 10 లో 9 గెలిచి 10 వ వ్యక్తి కూడా మనతో వచ్చినాడు. రేపు కూడా అదే పరిస్థితి ఉంటది.ఖమ్మం తెలంగాణకు ఒక దిక్సూచి. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీలో నియమితులైన మీ బాధ్యత రేపు మళ్ళీ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి.కార్యకర్తలకు న్యాయం జరగాలి.మార్కెట్ కమిటీలు వేశాం, లైబ్రరీ కమిటీలు వేశాం, రాష్ట్రంలో 60 మంది చైర్మన్లను వేశాం, మళ్ళీ వేయబోతా ఉన్నాం. పెద్దలు చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీలో పని చేసే దుర్గాప్రసాద్ మొదలు అందరినీ కూడా, పార్టీ కోసం పని చేసే ప్రతి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తది, కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తది అనే మాట కూడా ఈ సందర్భంగా మనవి చేస్తా ఉన్నాను. కాంగ్రెస్ పార్టీ అంటే అందరిది మిత్రులారా. అధికారం అంటే అందరిది. కేసీఆర్ కుటుంబంలో పదవులు పంచుకున్నట్టుగా ఉండదు. కాంగ్రెస్ పార్టీ అంటే కార్యకర్తల పార్టీ, అందరికీ అధికారాన్ని పంచుతాం అనే మాట కూడా ఈ సందర్భంగా మనవి చేస్తూ.. మరొక్కసారి ఇవాళ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమితులైన మీ అందరికీ కూడా ఇదొక గుర్తున్న బాధ్యత, ఒక మంచి పదవి, భవిష్యత్తు కోసం ఒక బాట అనే మాట కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ఇంత దూరం రావడానికి కారణం ఖర్గే ,రాహుల్ గాంధీ ఆదేశం కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉంటది, ఆ గ్రామాలకి వెళ్ళండి, ఆ గుండెకాయను పదిలం చేయండి అన్న మాటల్లో భాగంగానే ఖమ్మంకు వచ్చాను అనే మాట కూడా ఈ సందర్భంగా మనవి చేస్తూ మరొక్కసారి మీకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటా ఉన్నాను.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొండంత పని చేస్తున్నాం.గడప గడపకూ చెప్పండి.అధికారం లేక విపక్షం విలవిల నిప్పు తొక్కిన కోతుల్లా ప్రవర్తన ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే ప్రజా పాలన సాధ్యం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటన ఖమ్మం గత పాలకులు గోరంత చేసి కొండంత చెప్పుకున్నారు.కానీ మన ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి ఉన్నాం.కార్యకర్తలు నడుం బిగించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించాలి అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా,నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన మాట్లాడారు.కార్యకర్తలే ఈ ప్రభుత్వానికి పునాది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొనసాగుతున్నది కార్యకర్తల ప్రభుత్వమని పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే తపనతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు.కార్యకర్తల కష్టం, పోరాట ఫలితంగానే నేడు మనం అధికారంలో ఉన్నామని, ఆ బాధ్యతను గుర్తెరిగి ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.ప్రతిపక్షాల మాయమాటలను తిప్పికొట్టాలి పదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన వారు అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి విమర్శించారు. అధికారం పోయిందన్న కసితో నిప్పు తొక్కిన కోతుల్లా ఎగురుతున్నారని,మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు.మనం చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని గడప గడపకూ వివరించగలిగితే కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.వేడుకగా ప్రమాణ స్వీకారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, నగర కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఉత్సాహంగా బాధ్యతలు చేపట్టారు. డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్,కార్పొరేషన్ చైర్మన్లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి,అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, వేజండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, డాక్టర్ కాపా మురళి కృష్ణ, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, శీలం ప్రతాపరెడ్డి, రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కార్యక్రమమును విజయవంతం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ అధ్యక్షులకు,జిల్లా కాంగ్రెస్ నాయకులకు,నూతనంగా ఎంపికైన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులకు, నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులకు ,కార్యకర్తలకు,అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఏప్రిల్14(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెవిఆర్ఓసి, కిష్టారం ఓసి పీవోలు ప్రహ్లాద, ఏ.ఎల్.ఎస్.వి సునీల్ వర్మ, జేవియర్ సోమశేఖర రావు డిస్పెన్సరీ డాక్టర్ బి నరసింహారావు హాజరుకాగా, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసినారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సింగరేణి ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రేజర్ల, సత్తుపల్లి,కిష్టారం, ఎన్టీఆర్ నగర్ ,కాకర్లపల్లి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించినారు. విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి ఆదర్శమని, వారి కృషి పట్టుదలతో ఈరోజు ఆ ఫలాలను అనుభవిస్తున్నామని, ఆయన ఆదర్శ మార్గాలను మనందరం స్ఫూర్తిగా తీసుకొని,భవిష్యత్ తరానికి బాటలు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంఓ అధికారులు,సి ఎం ఓ ఏ ఐ గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల, నాయకులు సింగరేణి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ,వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- నాయుడుపేట సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన...
- మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత...
- ఏసిపి తిరుపతిరెడ్డి...
- మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ....



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేట సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. మున్సిపాలిటీలోని నాయుడుపేట సెంటర్ నందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను అందించిన మహానుభావుడు అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని, యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చటమే నిజమైన నివాళి

**వేంసూర్ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన శుభాకాంక్షలు మీ అందరికీ తెలియజేస్తున్నాను. అంటిరాని తనం దళిత వర్గం నుండి చదువు వల్ల సాధించిన టువంటి ఒక గొప్ప వ్యక్తి అంబేద్కర్. దళిత జాతి నుండి ఒక మేధస్సుగా ఒక మేధావిగా చదువు ద్వారా అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రపంచమే ఈ రోజున గొప్ప వ్యక్తిగా మారుమొగుతున్నటువంటి మహోన్నతుడు బిఆర్ అంబేద్కర్ ఈరోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న అందరికీ జై భీమ్ ఇప్పుడు మనం జరుపుకుంటున్న వేడుకల్లో మార్పు రావాలి ఆయన జన్మదినాన్ని స్మరించుకొని ఆయన మరణానికి గుర్తుగా ఫోటోకు పూలను వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించిన ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన సత్యాలు చాలా ఉన్నాయి మరణాన్ని జ్ఞాపకం చేసుకొని జన్మదిన వేడుకలు జరుపటం ఇది కాదుముఖ్యం విగ్రహాలు పెట్టి ఆయనకు దండలు వేయటం కాదునివాలి ఈరోజు అంబేద్కర్ యొక్క ఆశయాలను మనం చేసేవారిగా ఉండాలిఆయన గురించి వాస్తవాలు ప్రజలకు నేర్పించాలి ఒక మారుమూల గ్రామంలో పుట్టి చదువుకు పనికిరాని వాడై ఉండి చదువు ద్వారా ప్రపంచాన్ని గెలిచి ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛకు మనం పరిపాలిస్తున్న పాలనకు రాజ్యాంగానికి ప్రమాణికను తయారుచేసి రాజ్యాంగాన్ని తానే రాసి నేడు భారతవానికి ఒక చట్టాన్ని తయారుచేసిన అంబేద్కర్ విలువలను మన జ్ఞాపకం చేసుకోవాలి ఈ దేశంలో



ఎక్కడో అంటరాని వాడిగా పుట్టి దేశం మొత్తం గర్వించదగ్గ వ్యక్తిఈయనకు ఇదంతా ఎలా సాధ్యంఅనేది గ్రహించాలి కేవలం చదువు వల్ల గొప్ప శిఖరాలను అధిరోహించి ప్రపంచమే గర్వపడేలా తన మేధస్సును ఉపయోగించి ఒక చారిత్రకమైన ఘట్టంగా నిలిచిపోయిన అంబేద్కర్ యొక్క ఆశయాలను మనస్మరించాలి నేడు యువత చాలా ఉత్సాహంగా అంబేద్కర్ యొక్క జన్మదిన వేడుకలు చేస్తున్నారు నేడు అంతే ఉత్సాహంగా ఆయన ఆశయాలు కూడా పాటించాలి నేడు భారతదేశంలో స్వేచ్ఛ సమానత్వం లౌకిక వాదం ఇవన్నీ ఆశయాలు రాజ్యాంగంలో ముడిపడి ఉన్నాయి ఇప్పుడు వాటిని కోల్పోయే ప్రమాదం ఉంది రాజ్యాంగం గౌరవించాలి ప్రతి ఒక్కరు పాటించాలి ఓటు హక్కు కలిగించి ఓటు ద్వారా ప్రభుత్వాన్ని పడేయవచ్చు ప్రభుత్వాలు నిలబెట్టొచ్చు అని యువత గుర్తుకు తెచ్చుకోవాలి ఆయన ఇచ్చిన ఓటు హక్కును ప్రజలు దుర్వినియోగం చేస్తున్నారు యువతీ యువకులు చదువును ఉపయోగించుకొని ఆ చదువు వల్ల దేశ విదేశాల్లో తమ ఖ్యాతిని పెంపొందించొచ్చు చదువు వల్ల సంస్కారం రావాలి చదువు వలన కీర్తి రావాలి చదువు వల్ల భోగభాగ్యాలు వస్తాయి ఎటువంటి చదువులు దూరం చేసిన వాళ్ల దగ్గర నుంచి అందరికీ విద్యా అవసరమని ఈరోజు ప్రతి ఒక్కరు చదువుకునేటప్పుడు చేసిన ఆ మహానుభావులును ఆయన ఆశయాలు జ్ఞాపకం చేసుకోవాలి మన పిల్లలకు అంబేద్కర్ గొప్పతనాన్ని నేర్పించారు చదువు యొక్క గొప్పతనాన్ని నేర్పించాలి మర్యాదని నేర్పించాలి సంస్కారం నేర్పించాలి అందరూ సమానమే అనే నినాదాన్ని మనుషుల్లో తీసుకురావాలి ప్రతి గ్రామంలో ప్రతి పట్నంలోని యువతీ యువకులు ఆయన ఆశలు నెరవేర్చేవిధంగా ఉండాలంటే ఆయన ఆశించిన రీతిలో అభివృద్ధి చెందాలి.దళితులు రాజ్యం అధికారం రావాలి ఆడవారు మగవారు అనే తేడా లేకుండా అందరూ చదువుకోవాలి అందరూ అభివృద్ధి చెందాలి ఆయన చిన్నతనంలో చదువుకునే వయసులో పడిన కష్టాన్ని ఈరోజు మన పిల్లలకు నేర్పాలి చదువులే ఈరోజు అనేకులు చేత ఆయన గౌరవించబడుతున్నాడని తెలుసుకోవాలి ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పాలి ప్రతి ఇంట్లో ప్రతి క్కరూ చదువు కోవాలి తెలివి ఎవడు సొత్తు కాదు అందరు జ్ఞానవంతులు అవ్వాలి ప్రతి ఒక్కరు ఉద్యోగం చేయాలి ప్రతి ఒక్కరికి రాజ్యాధికారం కావాలి ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదవాలి ప్రతి ఒక్కరు తమ హక్కులను ఉపయోగించుకోవాలి ఇవే మనం నేర్పించాల్సిన బాధ్యత ఈరోజు దళితవాడలోనే ఆయన యొక్క విగ్రహాలు ఏర్పడుతున్నాయి దళిత వాడల్లో కాదు గ్రామ గ్రామాన ప్రతి వీధిలో ఆయన విగ్రహాలు పెట్టాలి ఎందుకంటే ఆ విగ్రహం చూసినప్పుడల్లా ఆయన మేధస్సును ఆయన వ్యక్తిత్వాన్ని జ్ఞాపకం చేసుకోవాలి ఆయనలాగా మనం ఉండాలనే నేర్పు రావాలి ఆయన గొప్పతనం ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలి ఈరోజు ఆయన పెట్టిన రిజర్వేషన్ వల్ల కూడా చాలామంది లబ్ధి పొందుతున్నారు అందరు అంటే దేశం మొత్తం ఒకప్పుడు ఆడవారికి రాజ్యాధికారం లేదు ఇప్పుడు రిజర్వేషన్ కోటాలో పొందుతున్నారు అగ్ర వర్గం నుండి అణగారిని వర్గాలసైతం ఆయనకు నివాళులు అర్పించాలి ఒకవేళ ఆరోజు ఆయన చేసిన కృషి చేయకపోతే భారతదేశం మరో విదంగా ఉండవచ్చు అయన ఫలితంగానే ఈరోజు మన స్వేచ్ఛ ఫలాలు అనుబవిస్తున్నావని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి ఈరోజు సాటి మనిషిని కూడా గౌరవిస్తున్నారు అంటే ఆయన పడిన ప్రయాస మరోసారి అర్థం చేసుకోవాలి మనం ఆయనను గుర్తు చేసుకొని బి ఆర్ కు నివాళులు మన గుండెల్లో అందించాలి ఆయన పుట్టిన రోజు మన హృదయాల్లో చేయాలి ఆయన ఆశయాలు మనం నెరవేర్చడమే ఆయనకు నిజమైన నివాళి ఆయన ఆశయాలు గౌరవించడము ఆయన ఆశయాలు నెరవేర్చుటమే మనం ఈరోజు అంబేద్కర్ ఇస్తున్న నిజమైన జయంతి వేడుకలు జై భీమ్

**వేంసూర్ ప్రజాజ్యోతి విలేకర్ బోయ ప్రసాద్**

## గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలు





**వేంసూరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** మండలంలోని ప్రతి గ్రామంలోని బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కూడా అంబేద్కర్ జయంతికి అంబేద్కర్ యొక్క ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు ప్రతి గ్రామంలోని అంబరాలు అంటేలా సంబరాలు చేశారు ఎక్కువగా యువకులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు కందుకూరు వెంకటపురం భరణిపాడు వేంసూరు గ్రామాల్లో యువత ఉత్సాహంతో జయంతి వేడుకలు నిర్వహించారు ప్రతి గ్రామంలో ఈరోజు అంబేద్కర్ విగ్రహాలు మెరిసిపోయాయి కొన్నిచోట్ల యువతీ యువకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు మరి కొన్నిచోట్ల అంబేద్కర్ ఆశయాలను నెమరు వేసుకుంటూ ఆయన ఆశయాలు సాధనగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు మొత్తానికి మండలంలోని ప్రతి గ్రామంలోని అంబేద్కర్ వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

- ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్

**ముదిగొండ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )**ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించిన ఎస్సై హరిత,ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్ సర్పంచ్ మాట్లాడుతూ కొనసాగిస్తామని, గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని, అంబేద్కర్ సాక్షిగా ఆయన విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ చెరుకూరి పార్వతి, మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి వార్డ్ మెంబర్ ఏసు పొంగు నాగమణి, సిపిఎం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

